శుక్రవారం తెలంగాణ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పీసీసీ మాజీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ ఎస్ శిలిష. బీఆర్ఎస్‌లో చేరిన తరువాత మాట్లాడుతున్న బిత్తిరి సత్తి

కాంగ్రెస్‌కు ఓటేస్తే భూముల విలువ గల్లంతు

- రియల్ ఎస్టేట్ ధమాల్ అయితదని ఆ రంగం వారు బాధపడుతున్నరు
- బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రనౌట్.. కేసీఆర్ సెంచరీ
- కేసీఆర్‌ది రైతుల ఎజెండా.. కాంగ్రెస్‌ది బూతుల ఎజెండా
- ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు
- కాంగ్రెస్ ఓడేవరకూ పోరాడుతా
- ఉప్పల్ బీఆర్ఎస్‌దే: పీసీసీ మాజీ కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పల్ కాంగ్రెస్ నేతలు

సీఎం కేసీఆర్‌ది, బీఆర్ఎస్‌ది రైతుల ఎజెండా అయితే.. కాంగ్రెస్ నేతలది బూతుల ఎజెండా. బూతులు మాట్లాడటం చాలా సులువు. కానీ మిషన్ భగీరథతో నీళ్లు ఇవ్వడం చాలా కష్టం. బూతులు మాట్లాడటం చాలా సులువు.. రైతుబంధు, కరెంట్ ఇవ్వడం, అంబేద్కర్ విగ్రహం కట్టడం చాలా కష్టం. అయినా ఆ పనులన్నీ సీఎం కేసీఆర్ చేసి చూపించారు. – మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): 'ఈ సారి మళ్లీ కేసీఆర్ రాకపోతే హైదరాబాద్ కూడా అమరావతిలా అయిపోతుందని రియల్ ఎస్టేట్ వ్యాపారులు అనుకుంటున్నారట. నేడు అమరావతిలో ఏమైంది? మొత్తం బిజినెస్ అవుట్' అని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పీసీసీ మాజీ కార్యదర్శి సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, ఏఎస్‌రావు నగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష దంపతులు, కార్మిక నేత గోపాల్ తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరెన్ని ట్రిక్కులు చేసినా.. ఎన్ని కుట్రలు పన్నినా.. ముఖ్యమంత్రిగా కేసీఆర్ సెంచరీతో హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే మాటలు, ముఠాలు, మంటలు అని దుయ్యబట్టారు. తెలంగాణలో ఆ పార్టీకి బలమైన నాయకత్వం లేదని చెప్పారు. రాష్ట్రానికి బలహీనమైన నా యకత్వం ఉండాలా? బలమైన నాయకత్వం ఉండాలో ప్రజలే ఆలోచించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ వైపు బలమైన సీఎం అభ్యర్థిగా కేసీఆర్ ఉంటే.. కాంగ్రెస్ వైపు ఎవరున్నారో నేటికీ తెలియదని చెప్పారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానంలో ఉన్నదని గుర్తుచేశారు. నాడు హైదరాబాద్‌లో కరెంట్ కావాలని పారిశ్రామిక వేత్తలు ధర్నాలు చేసినట్టు గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల నిరంతర కరెంట్ సీఎం కేసీఆర్ ఇస్తున్నారని చెప్పారు. ఇప్పుడు తెలంగాణలో కరువు లేదు, కర్ఫ్యూ లేదని స్పష్టంచేశారు. బాలీవుడ్ హీరో, పంజా బ్ ఎంపీ సన్నీ డియోల్ తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసి ఆశ్చర్యపోయారని అన్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్‌కు అర్థమైన అభివృద్ధి.. కాంగ్రెస్ గజనీలకు అర్థం కావడంలేదని చుర కలంటించారు.

జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ ఖాతా తెరవదు

జీహెచ్ఎంసీ పరిధిలోని ఎందరో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, వారందరికీ పార్టీలో సముచిత గౌరవం ఇస్తామని హరీశ్‌రావు చెప్పారు. ఉప్పల్, మేడ్చల్, మల్కాజిగిరి సహా హైదరాబాద్‌లోని అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. వస్తున్న సర్వే రిపోర్టుల ప్రకారం.. జీహెచ్ఎంసీలో కాంగ్రెస్ ఖాతా తెరవబోదని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ డకౌట్, కాంగ్రెస్ రన్ అవుట్‌తో.. కేసీఆర్ సెంచరీ కొట్టడం ఖాయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరినవారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, టీపీసీసీ మాజీ కార్యదర్శి సోమశేఖర్‌రెడ్డి, ఆయన భార్య కార్పొరేటర్ శిరీష, ఉద్యమకారుడు గోపాల్, ప్రభాకర్‌రెడ్డి, లంబు శ్రీనివాస్, విష్ణుమూర్తి, సంజీవ్‌రెడ్డి, మల్లికార్జునగౌడ్, సంజయ్‌జైన్, అరుణ, కే శ్రీనివాస్, అనిల్‌కుమార్ వంటి ప్రముఖ నేతలు, వందల సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఇన్‌చార్జ్ రావుల శ్రీధర్‌రెడ్డి, శాట్స్ మాజీ చైర్మన్ అల్లిపురం వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎవరీ సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి 1993 నుంచి రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టారు. ఉప్పల్ ఎన్ఏఎస్ఐ ప్రెసిడెంట్‌గా చేశారు. కాంగ్రెస్‌లో చేరి యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. మల్కాజిగిరి పార్లమెంటరీ యూత్ కాంగ్రెస్ ఎలెక్టెడ్ ప్రెసిడెంట్ 2012-2016, పీసీసీ సెక్రటరీగా 2016-2021 వరకు కొనసాగారు. సోమశేఖర్‌రెడ్డి ఒక సోషల్ యాక్టివిస్ట్. యువసేన ఫౌండేషన్‌ను 2002లో ప్రారంభించి.. ఉప్పల్‌లో మంచి నీళ్లు లేని దగ్గర మినరల్ వాటర్ ప్లాంట్ పెట్టి ప్రజలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఈ ఫౌండేషన్ ద్వారా హార్ట్ ఎటాక్ వచ్చిన నిరుపేదలకు ఉచితంగా మందులు, వైద్య సేవ అందిస్తున్నారు. కొవిడ్-19లో రూ.6 కోట్లు ఖర్చు చేసి ప్రజలకు నిత్యావసరాలు అందించారు. అప్పుడు నేషనల్ మీడియా కూడా సోమశేఖర్‌రెడ్డిపై కవర్ స్టోరీ చేసింది. ఆయన భార్య శిరీష ఏఎస్‌రావు నగర్ నుంచి కార్పొరేటర్‌గా భారీ మెజార్టీతో గెలిచారు. నాటి నుంచి రాజకీయాల్లో చాలా క్రియాశీలకంగా, నిర్మాణాత్మక పాత్ర పోషిస్తున్నారు.

నేను రేవంత్ బాధిత సంఘం అధ్యక్షుడ్ని

నేను కాంగ్రెస్‌లో ఆస్తులమ్ముకొని, భార్యా బిడ్డలను వదిలేసి రేవంత్ కోసం పనిచేశా. ఎంతో కష్టపడి పనిచేసిన నన్ను రేవంత్ న్యాప్కిన్‌లా వాడి పడేశాడు. నాలాంటి బాధితులు ఎందరో ఉన్నారు. 'రేవంత్ బాధితుల సంఘానికి' నేను అధ్యక్షుడ్ని. రేవంత్ గుర్తుపెట్టుకో.. నా శక్తిని తక్కువ అంచనా వేశావు.. హరీష్‌ను వదిలిన బాణంగా చెబుతున్నా.. నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకూ నీ ఓటమి కోసం పోరాడుతా. ఉప్పల్ గెలుపుపై ఎవ్వరికీ అనుమానాలొద్దు. ఎమ్మెల్యేగా బండారు లక్ష్మారెడ్డి ఫిక్స్. నా అభిమానులు, కార్యకర్తలు, వారి బంధువులంతా సీఎం కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు కృషి చేయాలి.

– సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి

'టూ..' గాళ్లను తరిమికొట్టాలె!

ముదిరాజ్ మీటింగుల మా బాధలు చెప్పుకున్నం. నేను అమ్ముడుపోయిన అంటున్నరు. తెలంగాణ తల్లిపాలు తాగినోడి లెక్క నాది. మొన్న కేసీఆర్ సారు.. 'నా పాసం బాలేపోతే ముదిరాజ్ తల్లి పాలు తాగి పెరిగిన' అన్నడు. నేను అదే కృతజ్ఞతతో ఉన్న. 'మా తండ్రి త్యాగం అసలే మరువం/పాలిచ్చి సాకిన రొమ్మును విడువం/కూటమి కుట్రల బానిస బతుకుల అస్తిత్వాన్ని అగ్గితో కడిగేస్తం.. తెలంగాణ నేలమీద వేద్దాము వేటు.. కారు గుర్తుకు వేద్దాము ఓటు' పాటందుకున్న. రాష్ట్రం కోసం తండ్రి వంటి కేసీఆర్ చేసిన త్యాగం వృథా పోవద్దు. రాష్ట్రం కోసం కొట్లాడినోడు ఉండాలని ప్రజలనుకుంటున్నరు. వాడెవడో వచ్చిన పచ్చని తెలంగాణను.. పచ్చడి చేస్తామంటే ఊరుకుందామా? మన రాష్ట్రానికొచ్చే టూ.. గాళ్లను తరిమి కొట్టాలె. కేసీఆర్ సార్‌ను హ్యాట్రిక్ సీఎంను చెయ్యాలె. వాళ్లు ఎన్ని తిట్టినా కేసీఆర్ సారు మనకు పెద్ద దిక్కు అయిండు. కంచంల అన్నమైండు. వాళ్లు చేసే ట్రిక్కులకు సారు హ్యాట్రిక్కు ఆగదు. హరీష్‌ను వంటి బాహుబలులుండగా ఆయనకు తిరుగులేదు. మన కేసీఆర్ సార్‌ను మించిన మెగాహీరో లేరు. సారొక్కడే బాధపడకుండా.. మనమంతా బరువు మొయ్యాలె.

– బత్తిరి సత్తి (రవికుమార్ ముదిరాజ్)

సర్పంచ్‌ల కొనుగోళ్లకు కాంగ్రెస్ యత్నం

- కొడంగల్‌లో అడ్డంగా దొరికిన ఆ పార్టీ నాయకులు
- ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం
- మంత్రి మహేందర్‌రెడ్డి హెచ్చరిక

కొడంగల్, అక్టోబర్ 27: ఓటమి భయంతో కొడంగల్‌లో కాంగ్రెస్ నాయకులు అడ్డదారులు తొక్కుతున్నారని, బీఆర్ఎస్ సర్పంచులకు డబ్బులు ఎరవేసి కొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బొంరాస్‌పేట మండలంలో గిరిజన సర్పంచులను కొనుగోలు చేసేందుకు యత్నించి కాంగ్రెస్ నేతలు అడ్డంగా దొరికిపోయినట్టు ఆయన తెలిపారు. ఒక్కో సర్పంచ్‌కు రూ.15 లక్షలు ఇస్తామనే ఆశ చూపించి, కాంగ్రెస్ వైపు తిప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి పాటుపడితే.. కాంగ్రెస్ మోసాలకు, దౌర్జన్యాలకు పాల్పడుతూ అడ్డదారిలో అధికారాన్ని దక్కించుకోవాలనే ప్రయత్నంలో ఉన్నట్టు విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు పార్టీకి కట్టుబడి ఉంటారని, ఎవరూ ప్రలోభాలకు లొంగరనే విషయాన్ని గిరిజన సర్పంచులు నిరూపించినట్టు ఆయన పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టిన గిరిజన బీఆర్ఎస్ సర్పంచ్‌లు నర్సింహానాయక్, శంకర్ నాయక్, రవినాయక్‌ను మంత్రి అభినందించారు. కొనుగోళ్ల వ్యవహారంపై ఈసీకి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

కొడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ కుట్రలను తిప్పికొట్టిన గిరిజన సర్పంచులను అభినందిస్తున్న మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి

జూపల్లి బంధువు కుమార్‌రావును బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బీరం

జూపల్లి బంధువు బీఆర్ఎస్‌లోకి..

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

కొల్లాపూర్, అక్టోబర్ 27 : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీప బంధువు, కొల్లాపూర్‌కు చెందిన జూపల్లి కుమార్‌రావు బీఆర్ఎస్ గూటికి చేరారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన గులాబీ పార్టీలో చేరగా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నేత రంగినేని అభిలాష్‌రావు సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీరం మాట్లాడుతూ.. మంచిచేసే పార్టీలోకి వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వలస కడుతున్నారని చెప్పారు. అనంతరం కుమార్‌రావు మాట్లాడుతూ 19 ఏండ్ల జూపల్లి హయాంలో కొల్లాపూర్‌లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారిందని విమర్శించారు. బీరం హయాంలో ప్రగతి పరుగులు పెట్టిందని, అందుకే బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు తెలిపారు.

కేసీఆర్ నమ్మకం.. కాంగ్రెస్ నాటకం

- తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన కేసీఆర్ ఎక్కడ?
- ఉద్యమకారులపై తుపాకీ పెట్టిన రేవంత్ ఎక్కడ?
- తెలంగాణ పథకాలు సూపర్‌హిట్
- ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి : మంత్రి హరీశ్

ఇబ్రహీంపట్నం బూత్‌స్థాయి కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్ తదితరులు

ఇబ్రహీంపట్నం/అందోల్, అక్టోబర్ 27: కేసీఆర్ అంటే నమ్మకమని, కాంగ్రెస్ అంటే నాటకమని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ అంటేనే కుట్రలు, కుతంత్రాలు, మోసాలకు పుట్టినిల్లులాంటిదని మండిపడ్డారు. ఆ పార్టీ సోషల్‌మీడియాలో బోగస్ ప్రచారం చేస్తూ అధికారంలోకి రావటానికి కుట్రలు పన్నుతున్నదని ఆరోపించారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మన్నెగూడ బీఎంఆర్ కన్వెన్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ బూత్‌స్థాయి కన్వీనర్ల సమావేశానికి, సంగారెడ్డి జిల్లా పోతులబొగుడలో అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి పోటీ కానేకాదని మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ కోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని చావు నోట్లో తలపెట్టి, కేంద్రం మెడలు వచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన కేసీఆర్ ఎక్కడ? ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రేవంత్‌రెడ్డి ఎక్కడ? అని అన్నారు. కేసీఆర్‌కు అభివృద్ధి ధ్యాస తప్ప వేరే ఆలోచనలు ఉండవని చెప్పారు. కేసీఆర్ అంటేనే అభివృద్ధి అని, కేసీఆర్ అంటేనే నమ్మకమని, కాంగ్రెస్ అంటే బూటకమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో నమ్మకద్రోహం చేసి అధికారంలోకి వచ్చిందని, ఆ రాష్ట్ర రైతులే స్వయంగా తెలంగాణకు వచ్చి కాంగ్రెస్ బండారాన్ని బయటపెడుతున్నారని వివరించారు. కర్ణాటక డబ్బులు తెచ్చి తెలంగాణ ప్రజల ఓట్లు కొనాలని ప్రయత్నం చేస్తున్నదని, కానీ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ఎవరూ కొనలేరని స్పష్టం చేశారు.

రైతులంటే కాంగ్రెస్‌కు పగ

కాంగ్రెస్ మొదట్నుంచీ రైతు వ్యతిరేక పార్టీ అని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రైతుబంధును ఆపాలని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఆ పార్టీని బంగాళాఖాతంలో కలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సూపర్‌హిట్ అని, వీటిని బూత్‌స్థాయి కన్వీనర్లు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. 'కేసీఆర్ భరోసా' ఇస్తున్న పథకాలపై ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నదని, వీటిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీ బీబీపాటిల్, ఎమ్మె ల్సీ గొరటి వెంకన్న, సంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎన్నికల ఇన్‌చార్జి ఫారూఖ్‌హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- గుర్రంపోడులో బీఆర్ఎస్ జనగర్జన

ఇన్నాళ్లు బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవిస్తూ ఎన్నికల సమయంలో పార్టీకి ద్రోహం చేసిన నేతలపై అక్కడి జనం తిరగబడ్డారు. కొందరు నేతలు పోతే ఏం.. తామంతా బీఆర్ఎస్ వెంటే ఉంటామంటూ కదం తొక్కారు. వేలాది మంది తరలివచ్చి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని తమ ఆశీర్వాదాలు బీఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్‌కే అంటూ ప్రకటించారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడు మండల కేంద్రం శుక్రవారం జన జాతరను తలపించింది. మండలం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో జనం తరలి వచ్చారు. జై కేసీఆర్.. జై బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. – నల్లగొండ, నమస్తే తెలంగాణ ప్రతినిధి

రఘునందన్.. మా ఊరికేం చేశావ్?

- చేగుంట మండలంలోని పలు గ్రామాల ప్రజల నిలదీత
- చేసేది లేక అక్కడినుంచి జారుకున్న ఎమ్మెల్యే, నేతలు

ఏం అభివృద్ధి చేశావంటూ ఎమ్మెల్యే రఘునందన్‌రావును నిలదీస్తున్న ఓ మహిళ

చేగుంట, అక్టోబర్ 26: ఎన్నికల ప్రచారంలో బీజేపీ నేతలపై నిరసనలు పేట్రేగిపోతున్నాయి. శుక్రవారం మెదక్ జిల్లా చేగుంట మండలంలోని గ్రామాలకు వెళ్లిన బీజేపీ నేతలను స్థానికులు నిలదీశారు. దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని మండిపడ్డారు. ఇటీవల చందాయిపేట, కసాన్‌పల్లి, అనంతసాగర్, ఉల్లి తిమ్మాయిపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమ గ్రామాలను ఏం అభివృద్ధి చేశావని వచ్చావంటూ మహిళలు, వృద్ధులు నిలదీశారు. దివంగత రామలింగారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి పనులు చేసేవారని, అందరి గురించి అడిగేవారని గుర్తుచేశారు. దీంతో చేసేది లేక ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు జారుకొన్నారు.

4.55 కోట్ల విలువైన బంగారు ఆభరణాల స్వాధీనం

- గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా..
- సంగారెడ్డి జిల్లా చిరాగ్‌పల్లి చెక్‌పోస్టు వద్ద సీజ్

జహీరాబాద్, అక్టోబర్ 27: అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, సరైన పత్రాలు లేని కారణంగా రూ.4.55 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిరాగ్‌పల్లి ఎస్సై కథనం ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం చిరాగ్‌పల్లి శివారులో మాడ్గి చౌరస్తా వద్ద పోలీసులు గుజరాత్ నుంచి హైదరాబాద్‌కు స్కార్పియో వాహనంలో 6,986.30 గ్రాములు, 22 క్యారెట్ బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 4.55 కోట్లు ఉంటుందని ఎస్సై తెలిపారు.

హైదరాబాద్‌లో 2.56 కోట్ల నగదు సీజ్

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ జిల్లాలో శుక్రవారం రూ.2.56 కోట్ల నగదు సీజ్ చేసినట్టు ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.42.28 కోట్ల నగదును సీజ్ చేసినట్టు వెల్లడించారు. 378 ఎఫ్ ఐఆర్‌లను నమోదు చేసినట్టు వివరించారు.

కాంగ్రెస్.. ఇదేం గూండాగిరి

- మానకొండూర్ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌పై దాడి
- మేం తిరగబడితే తట్టుకోలేరు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీఆర్

తిమ్మాపూర్, అక్టోబర్ 27: కాంగ్రెస్ నేతలు రెచ్చిపోయారు. గూండాగిరి చేస్తూ భయభ్రాంతులకు గురిచేశారు. గురువారం అర్ధరాత్రి మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ క్యాంపు ఆఫీస్‌పై దాడికి దిగారు. ఎమ్మెల్యే గన్‌మెన్లపై, డ్రైవర్లపై నానా దుర్భాషలాడుతూ బెదిరింపులకు దిగారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన గోగూరి నర్సింహారెడ్డి, పోలంపల్లి ఎంపీటీసీ రమేశ్, ఇంకా ముగ్గురు నేతలు గురువారం రాత్రి 11 గంటల సమయంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లోకి వెళ్లి రౌడీల అవతారమెత్తారు. 'ఎలక్షన్ కోడ్ ఉండగా.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలా ఉంటారు' అంటూ సిబ్బందిపై దౌర్జన్యం చేశారు. కుర్చీలు, డస్ట్ బిన్‌లను పడేశారు. స్రమాచారం మేరకు పోలీసులు వచ్చి కాంగ్రెస్ నాయకులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.కాగా, ''మీ లాగా మేం రౌడీయిజం చేస్తే తట్టుకోలేరు' అని బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు హెచ్చరించారు. అర్ధరాత్రి సమయంలో ఎమ్మెల్యే అధికారిక నివాసంపై దాడికి దిగడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.

మాచారంలో కాంగ్రెస్ ఆగడాలు

- ఎమ్మెల్యే గువ్వల వాహనాన్ని అడ్డుకునే యత్నం
- బీఆర్ఎస్ వర్గీయులపై దాడి
- పెనిమిళ్లలో గువ్వల అమలపై కూడా..

అచ్చంపేట, అక్టోబర్ 27: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వాహనంపై కాంగ్రెస్ వర్గీయులు దాడికి యత్నించారు. శుక్రవారం మాచారంలో రాంచంద్రయ్యతోపాటు పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం గ్రామంలో పర్యటించిన ఆయన తిరిగి వస్తున్న క్రమంలో వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులు కలుగజేసుకొని వారిని అడ్డుకోవడంతో ఎమ్మెల్యే ముందుకు కదిలారు. ఈ ఘర్షణలో ఇద్దరు బీఆర్ఎస్ నాయకులకు గాయాలయ్యాయి. ఉప్పునుంతల మండలం పెనిమిళ్లలో బతుకమ్మ వేడుకల్లో తన సతీమణి అమల మాట్లాడుతుండగా.. మైక్ వైర్ కటేచేసి చిల్లరగా వ్యవహరించి దాడికి పాల్పడేందుకు యత్నించారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

కరీంనగర్ కలెక్టర్, సీపీ బదిలీ

- ఆదేశించిన ఎన్నికల కమిషన్

కరీంనగర్, అక్టోబర్ 27 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ కలెక్టర్ బీ గోపి, పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బారాయుడును బదిలీ చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల విధుల్లో ఉన్న ఈ ఇద్దరు అధికారులను ఆకస్మికంగా బదిలీ చేస్తూ జనరల్ అడ్మినిస్ట్రేషన్‌లో రిపోర్టు చేయాలని ఆదేశాలు ఇచ్చింది. బదిలీ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి రానుండడంతో విధుల్లో ఉన్న ఆ ఇద్దరు ఆకస్మికంగా విధుల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌కి, సీపీ డీసీపీకి బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నాయి.

సీటుకు నోటుతో అమెరికాలో విల్లాలు

- రేవంత్ జైలుకు పోవడం ఖాయం
- నమ్మించి గొంతు కోయడంలో దిట్ట
- కొడంగల్‌లో పోటీ చేస్తా: కొత్త మనోహర్‌రెడ్డి

బడంగ్‌పేట, అక్టోబర్ 27: సీటుకు నోటు తీసుకొని రేవంత్‌రెడ్డి అమెరికాలో విల్లాలు తీసుకున్నారని కొత్త మనోహర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ జిల్లెలగూడ సాయిరాం కాలనీలోని ఆయన నివాసంలో మాట్లాడారు. ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశావాహుల నుంచి డబ్బులు, భూములు తీసుకొని నమ్మిన వాళ్లను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే టికెట్ ఆశించిన రాగిరెడ్డి లక్ష్మారెడ్డి, గద్వాల విజయ్ చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయం వద్ద పసుపు, కుంకుమ నీళ్లు పోసుకొని ప్రమాణం చేశారని గుర్తుచేశారు. రేవంత్ డబ్బులు, భూములు తీసుకోకపోతే భాగ్యలక్ష్మి దేవాలయానికి వెళ్లి ప్రమాణం ఎందుకు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకరి దగ్గర 5 ఎకరాల భూమి, రూ.10 కోట్లు, మరొకరి దగ్గర రూ.12 కోట్లు, మరొకరి దగ్గర రూ.25 కోట్లు తీసుకున్నట్టు తెలుస్తున్నదని చెప్పారు. తాను కొడంగల్‌లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. రేవంత్‌ను ఓడించడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. సోమశేఖర్‌రెడ్డిని నమ్మించి గొంతు కోశారని ఆరోపించారు. సమావేశంలో సంతోష్‌కుమార్, నర్సింగ్ యాదవ్, కార్తీక్‌రెడ్డి, పవన్, చిర్ర లింగం, శంకర్, కుసకంటి రవి, గాన్షీరాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బీసీ సీఎం ప్రకటన హాస్యాస్పదం

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్‌గౌడ్

హైదరాబాద్, అక్టోబర్27 (నమస్తే తెలంగాణ): కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయని బీజేపీ నేడు రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించడం హాస్యాస్పదమని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు కిశోర్‌గౌడ్ విమర్శించారు. కేంద్ర మంత్రి అమిత్‌షా అబద్ధాల, దివాళాకోరు తనానికి బీసీ సీఎం ప్రకటనే న